హైదరాబాద్ వార్త



# స్టేషనరీ కొనుగోళ్లలో జాగ్రత్తలు తప్పనిసరి..!

**-పరిశీలించి కొంటేనే మన్నికైన వస్తువులు లభ్యం**
**-తల్లిదండ్రులు,విద్యార్థులతో కిక్కిరిసిపోతున్న దుకాణాలు**
**-అధికధరలతో దోపిడీచేస్తున్న స్టేషనరీ వ్యాపారులు**



**హైదరాబాద్,జూన్ 13,ప్రభాతవార్త:** వేసవి సెలవులను ముగించుకుని విద్యార్థులు తిరిగి పాఠశాలలకు వెళ్తున్నారు. వారికి పుస్తకాలు నోట్ బుక్‌లు,బ్యాగ్‌లు పెన్నులు పెన్సిళ్ల కొనడంలో తల్లిదండ్రులు నిమగ్నమైపోయారు. దీంతో నగరంలోని వివిధ స్టేషనరీ షాపులు విద్యార్థులు, తల్లిదండ్రులతో కిక్కిరిసి పోతున్నాయి.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగానే ఇస్తున్నా..ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కచ్చితంగా పుస్తకాలు కొనుక్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే అధిక ఫీజులతో బేజారవుతున్న తల్లిదండ్రులకు పుస్తకాల కొనుగోలు అదనపు భారం అవుతోంది. చాలా ప్రైవేట్ పాఠశాలలు ముందే ఆయా కంపెనీల వారితో మాట్లాడుకుని భారీ మొత్తంలో స్కూళ్లకే నోట్‌బుక్స్ తెప్పించుకొని విద్యార్థులకు అధిక ధరలకు అమ్ముతున్నారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలైతే సొంతంగా పుస్తకాలను ముద్రించి ధరను కూడా వారే నిర్ణయించి విద్యార్థుల నుండి అందినకాడికి దోచుకుంటున్నారు.ఈదోపిడీ ఇలా ఉంటే స్టేషనరీ నిర్వాహకులు కూడా విద్యార్థులను, తల్లిదండ్రులను నిలువునా దోచేస్తున్నారు. ఈమేరకు తూనికలు కొలతల అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లోని స్టేషనరీ,గిఫ్ట్ షాపుల్లో విస్తృత దాడులు నిర్వహించారు. పుస్తకాల అమ్మకాల్లో కొందరు వ్యాపారులు భారీగా మోసం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రత్యేకించి పుస్తకాల పై ఎమ్మార్పీ ధరలు ముద్రించకపోవడం, తయారీ దారుడి చిరునామా లేకపోవడం వంటివి అధికారులు తనిఖీల్లో బయటపడ్డాయి. వ్యాపారులు చెప్పినట్టుగా నిర్ణీత పేజీలు లేకపోవడం,పుస్తకం మందం తక్కువగా ఉండటం వంటివే కాకుండా ఎంఆర్‌పీ ముద్రించకుండా ధరలు వారే నిర్ణయించి అమ్ముతున్నారు.ఇక గిఫ్ట్ ఆర్టికల్స్,పెన్నులు,పిల్లలకు అవసరమై వస్తువులు,నోట్‌పుస్తకాలు ఇతర వస్తువులపై ఎమ్మార్పీ ధరలు లేకుండా అమ్ముతున్న విషయం బయటపడటంతో ఆయా స్టేషనరీలను హెచ్చరించి నోటీసులు ఇచ్చారు

**తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి ..**

వినియోగదారుల హక్కుల చట్టం-1986ప్రకారం ప్రతి అమ్మకం దారుడు తాను అమ్మే వస్తువులకు సంబంధిచి ఎమ్మార్పీ,ఉత్పత్తిదారుడి చిరునామా కచ్చితంగా ముద్రించాలి.అయితే స్టేషనరీ షాపుల్లో మాత్రం ఎలాంటి ఎమ్మార్పీ, చిరునామాలు లేకుండా వినియోగదారుల కళ్లుగప్పి అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే అధిక ఫీజులతో బేజారవుతున తల్లిదండ్రులకు పుస్తకాల కొనుగోలు అధనపు భారంగా మారింది. షాపుల్లో కూడా ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలు ఎక్కువ ధరకే అమ్ముతున్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్కడ తక్కువ ధరకు దొరుకుతాయో ముందుగానేకనుక్కోవాలి.హోల్‌సేల్ వ్యాపారుల వద్ద పుస్తకాలు కొనుగోలు చేస్తే తక్కువ ధరకు దొరకడంతో పాటు నాణ్యమైన పుస్తకాలు, నోట్ బుక్‌లు దొరికే అవకాశం ఉంది.నోట్స్ కొనేటప్పుడు పేపర్ క్వాలిటీ,అట్టలు గట్టిగ ఉన్నాయా లేదా చూసుకోవాలి. అలాగే పెన్నులు,పెన్సిళ్లు సైతం తక్కువ ధరకే లభిస్తాయి. ఆమేరకు కొనుగోలు దారుడికి లాభం కలిగినట్టే..నోట్ పుస్తకాలన్నీ ఒకేసారి కాకుండా అర్థసవత్సరానికి సరిపడకొని మిగతావి కొన్న నోట్స్ రాయడం పూర్తయిన తర్వాత కొనాలి.ఒకేసారి నోట్స్‌బుక్ కొటే విద్యార్థి వాటిని వృథా చేసే ఆస్కారం ఉంటుంది.అంతే కాకుండా వాటిని స్కూళ్లనో..లేక ఇంట్లోనో పోగొట్టే అవకాశం ఉంటుంది.అలాగే బ్యాగుల కొనుగోలు విషయంలో కూడా తల్లిదండ్రులు వాటి నాణ్యతను,మన్నికు తప్పక దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సౌకర్యంగా ఉన్నబ్యాగులనే కొనాలి. వాటిలో కంపాక్స్ బాక్స్,టిఫిన్‌బాక్స్ వంటివి పెట్టుకోవడానికి అనువుగా ఉన్నవాటిని ఎంపిక చేసుకోవాలి.ఇక పెన్నుల పెన్సిళ్ల కొనడంలో జాగ్రత పాటించాలి. ఒకేసారి ప్యాకెట్ కంటే ఎక్కువ కొనొద్దు అలాకొంటే విద్యార్థులు వాటిని పోగొట్టే అవకాశం ఉంటుంది. ఇక స్కూల్‌డ్రెస్‌లు, షూస్ వంటి వాటి కొనుళ్లపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఒకసారి కొంటే సవంత్సరం అంతా వినియోగిస్తారు కాబట్టిమన్నికైన,చూసేందుకు బాగా ఉన్నవాటినే కొనాలి. రేటు విషయంలో మనం కొనుగోలు చేసే వస్తువుల ధరలు పలుదుకాణాల్లో వాకబు చేయడంద్వారా తక్కువ దొరకడంతో పాటు నాణ్యమైన వస్తువులు దొరికే అవకాశం ఉంది. ఇలా ప్రతి తల్లిదండ్రులు తగిన జాగ్రత్తతో వస్తువులను ఎంపిక చేసుకుంటే ప్రతి పైసా వృథా కాకుండా ఉంటుంది.

# నగరంలో దంచికొట్టిన వర్షం

**-లోతట్టు ప్రాంతాలు జలమయం..పొంగిపొర్లిన డ్రైనేజీ**





**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** భాగ్యనగరంలో వర్షం దంచికొట్టిం ది. పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.వాన పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నగరంలోని నాంపల్లి, లక్డీకపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, ట్యాంక్‌బండ్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, అబిడ్స్, కోటి, గోషామహల్, చార్మినార్, మలక్‌పేట్, చాదర్ ఘాట్‌లలో కుండపోతగా వర్షం పడుతోంది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలు జలమయమవడంతో పాటు డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురుస్తోండటంతో ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు రాలేకపోతున్నారు. కాలనీలను వర్షపు నీరు ముంచెత్తడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు.ఒక్కసారిగా భారీ వర్షం కురుస్తోండటంతో ప్రజల కార్యకలాపాలు నిలిచిపోయాయి.పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం నెలకొంది. ఈదురు గాలులతో చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. చాలా కాలనీల్లో కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది. వర్షం కురుస్తోండటంతో జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్,మేడ్చల్, మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో నిన్న(గురువారం) పడిన వర్షానికి అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలులు గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పిడుగులు పడే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది.

జీహెచ్ఎంసీ మన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్‌తో పాటు డీఆర్ఎఫ్ బృందాలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది.

# డీసిల్టింగ్ పనులు వేగంగా జరగాలి : హైడ్రా కమిషనర్

**-చింతల్ బస్తీలో నాలా విస్తరణ పనులు పరిశీలన**



నాలావిస్తకరణ పనులు పరిశీలిస్తున్న కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు పనులు త్వరగా జరగాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. నాలాల్లో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూడాలని నాలా ఆక్రమణలుంటే వెంటనే తొలగించాలన్నారు. శుక్రవారం ఖైరతాబాదవ్ చింతల్‌బస్తీ మీదుగా సాగే బుల్కాపూర్ నాలా విస్తరణ పనులను శుక్రవారం పరిశీలించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12, పింఛను ఆఫీసు దగ్గర 15 మీటర్ల వెడల్పుతో ఉండాల్సిన నాలా చింతలబస్తీ వైపు 7 మీటర్ల మేర కబ్జాలు జరగగా బుధవారం హైడ్రా వాటిని తొలగించిన విషయం విధితమే..అయితే ఆక్రమణలు తొలగించినా.. కబ్జాల వల్ల కల్వర్టు కింద సగం భాగం పూడికపోయింది. ఆ పూడిక తీతతో పాటు.. కబ్జాల తొలగింపు పనులు త్వరగా జరగాలని కమిషనర్ ఆదేశించారు. జేసీబీలను కాలువలోకి దించి చెత్తను మొత్తం తొలగించాలని సూచించారు. వరదకు ఆటంకం లేకుండా నాలా ఇతర ప్రాంతాల్లో కూడా కబ్జాలుంటే తొలగించాలని ఆదేశించారు. శంకరిపల్లిలోని బుల్కాపూర్ చెరువు నుంచి వచ్చే బుల్కాపూర్ నాలా మియాఖాన్ గడ్డ, జన్వాడ, ఖానాపూర్, కోకాపేట, నార్సింగి, పుప్పాలగూడ, మణికొండ, రాయదుర్గం, ఓయూకాలనీ, షేక్‌పేట, బీజేఆర్ నగర్, మహాత్మాగాంధీనగర్, హాఖీమ్సా విరాట్‌నగర్, బృందావన్ కాలనీ, టోలిచౌకి, మెహిదీపట్నం మిలటరీ ఏరియా, బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12, చింతలబస్తీ, తుమ్మలబస్తీ, ఖైరతాబాద్ మీదుగా హుస్సేన్‌సాగర్‌కు వరదనీరును ఈ చారిత్రక బుల్కాపూర్ నాలా తీసుకువస్తుంది.

# అవన్నీ నమ్మొద్దు.. హైకోర్టు స్టే ఇవ్వలేదు

**-ఓల్డ్ సిటీ మెట్రో రైలు పనులపై క్లారిటీ ఇచ్చిన ఎన్వీఎస్‌రెడ్డి**
**-ఇప్పటివరకు 311 ఆస్తులు స్వాధీనం**
**-పునరావాస నష్టపరిహారం కింద రూ.283 కోట్ల పంపిణీ**



**హైదరాబాద్, జూన్ 13 ప్రభాతవార్త** పాతనగరంలో మెట్రో రైల్ పనులపై హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిందంటూ కొన్ని పత్రికలు,న్యూస్ ఛానళ్ళలో వచ్చిన వార్తలు అవాస్తవంగానూ, తప్పుదారి పట్టించేవిగాను ఉన్నాయని హెచ్ఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో పనులపై హైకోర్టు ఎటువంటి స్టే ఆర్డర్ ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంకు ప్రతిస్పందనగా హెచ్ఏఎంఎల్ హైకోర్టుకు గతంలో దాఖలు చేసిన కౌంటర్‌లో, పాతనగరంలో ఏ వారసత్వ నిర్మాణాన్ని తాకడం లేదా కూల్చివేయడం జరగదని విన్నవించినట్టు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. చార్మినార్, ఫలక్‌నుమా చారిత్రాత్మక నిర్మాణాలు మెట్రో రైల్ అలైన్మెంట్‌కి దూరంగా ఉన్నాయని అఫిడవిట్ లో పేర్కొన్నట్టు ఆయన చెప్పారు. ఎటువంటి పురాతన కట్టడాలను, ప్రాంగణాలను తాకడం లేదా కూల్చివేయడం జరిగే ప్రసక్తే లేదని హెచ్ఏఎంఎల్ తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ న్యాయస్థానానికి హామీ ఇచ్చారని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.ఆ తరువాత పిటిషనర్ మరియు హెచ్ఏఎంఎల్ అదనపు అఫిడవిట్లు, కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేశారన్నారు. కొన్ని రోజుల క్రితం పిటిషనర్ దాఖలు చేసిన తాజా అదనపు అఫిడవిట్లకు అదనపు అడ్వకేట్ జనరల్ హెచ్ఏఎంఎల్ తరఫున తన ప్రతిస్పందనను దాఖలు చేయడానికి కొంత సమయం కోరారని ఆయన చెప్పారు. హైకోర్టు సమగ్రమైన కౌంటర్ దాఖలు చేయడానికి మూడు వారాల సమయం ఇచ్చిందని తెలిపారు. మధ్యంతర ఉపశమనం ఏదైనా ఇదివరకు ఇచ్చి ఉంటే, తదుపరి విచారణ తేదీ వరకు అది అమలులో ఉంటుందని మాత్రమే హైకోర్టు తన ఉత్తర్వులలో పేర్కొందని ఆయన వివరించారు. హైకోర్టు ఆదేశాలను వక్రీకరిస్తూ కొందరు తప్పుడు సమాచారం అందిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభావిత ఆస్తుల యజమానులకు ఇచ్చే కన్సెంట్ అవార్డుల ఆధారంగా సముచితమైన పరిహారం చెల్లించిన తర్వాతే ప్రైవేట్ భవనాల కూల్చివేత పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. పాత నగరంలో ఆస్తుల కూల్చివేతలో ఉన్న సవాళ్లను వివరిస్తూ, ఒకదానికొకటి అనుకొని ఉన్న భవనాలు, సంక్లిష్టంగా ముడిపడిన విద్యుత్, టెలికాం,ఇతర కేబుల్ వైర్లు ఉండటంతో, హెచ్ఏఎంఎల్ ఇంజినీర్లు మరియు అధికారులు రాత్రిపూట ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా వారసత్వ కట్టడాలను మినహాయించి మిగిలిన ప్రభావిత ఆస్తులను జాగ్రత్తగా కూల్చివేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి వారు రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. కన్సెంట్ అవార్డులకు అంగీకరించేలా ప్రభావిత ఆస్తుల యజమానులను ఒప్పించడంలో హెచ్ఏఎంఎల్ అధికారులు, ముఖ్యంగా మహిళా అధికారులు చేస్తున్న కృషిని ఎన్వీఎస్ రెడ్డి అభినందించారు. పాతనగరవాసులు ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలన్న ఆకాంక్షతో ఉత్సాహంగా తమ సహకారాన్ని అందించడం పట్ల మెట్రో ఎండీ కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు నిర్లక్ష్యానికి గురైన పాతనగరంలో, మెట్రో రైల్ ప్రాజెక్టు పనుల ప్రగతిపై వారంతా సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటివరకు దాదాపు 311 ఆస్తులను స్వాధీనం చేసుకున్నామని, సహాయ పునరావాస నష్టపరిహారం కింద వాటి యజమానులకు ఇప్పటి వరకు రు.283 కోట్లు పంపిణీ చేశామని ఆయన తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరి




బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి

**హైదరాబాద్,జూన్ 13, ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు లక్డీకపూల్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించగా అదనపు కలెక్టర్లు జి. ముకుంద రెడ్డి, కదిరవన్ పలని, జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలసి పూల గుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

# మూడు వృక్షాలకు బైసన్ పోలో గ్రౌండ్‌లో జీవం



చెట్లను తొలగించి బైసన్‌పోలో గ్రౌండ్‌లో జీవం పోసిన ఏసీపీ.

**బేగంపేట జూన్ 13,ప్రభాతవార్త** బేగంపేట ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఆనుకుని ఉన్న ఫ్యాట్నీ నాలా వద్ద రెండు భవనాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేసిన విషయం పాఠకులకు విధితమే. అయితే ఈ ప్రాంతంలో ఉన్న వృక్షాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా వాటిని నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు ఆధ్వర్యంలో శుక్రవారం అధికారులు వియటీప ఫౌండేషన్ సహాయంతో బైసన్ పోలో గ్రౌండ్‌కు తరలించి అక్కడ వాటికి తిరిగి జీవం పోశారు.రెండు వేప చెట్లు,ఒక రావి చెట్టును ఏసీపీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ,కంటెన్మెంట్,వియటీప ఫౌండేషన్ సహాయంతో బైసన్ పోలో గ్రౌండ్‌కు విజయవంతంగా తరలించి అక్కడ వాటిని తిరిగి నాటి జీవం పోశారు.ఈ సందర్భంగా నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.,శంకరరాజు మాట్లాడుతూ చెట్లకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని రకాలైన అనుమతులతో వియటీప ఫౌండేషన్ సహాయంతో బైసన్ పోలో గ్రౌండ్‌లో నాటామన్నారు.వాటిపట్ల అనుక్షణం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వియటిప ఫౌండేషన్ కు చెందిన మోహిత్,ట్రాఫిక్ ఆర్ ఎస్సై అశోక్ రెడ్డి,పి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్‌నెస్ లేని ప్రైవేటు పాఠశాలల బస్సులపై ఆర్టీఎ అధికారుల కొరడా

**- 21బస్సులు సీజ్ చేసిన అధికారులు**
**- వాహనదారులందరూ రవాణా శాఖ నిబంధనలు పాటించాలి : డిటిసి**



ప్రైవేటు పాఠశాలల బస్సుల పర్మిట్‌లను తనిఖీ చేస్తున్న రవాణాశాఖ అధికారులు.

**నార్సింగి, జూన్ 13 ప్రభాతవార్త :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో శుక్రవారం రవాణా శాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలల బస్సులపై కొరడా ఝులిపించారు. డిటిసి సదానందం ఆదేశాల మేరకు రవాణా శాఖ ఎంవిఐలు ఐదు బృందాలుగా విడిపోయి రోడ్లపైకి వచ్చారు. ఒక్క రోజులోనే వందలాది బస్సులను తనిఖీ చేసి రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న, ఫిట్‌నెస్‌లేని, పన్నులు చెల్లించని 21.బస్సులను సీజ్ చేశారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం అయిన రెండవ రోజే రవాణా శాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలల బస్సులపై విరుచుకు పడ్డారు. గతంలో జరిగిన పలు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, అలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ దాడులు జరిపినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిటిసి సదానందం మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదుర్కోకుండా సురక్షితంగా పాఠశాలలకు, ఇళ్లకు వెళ్లాలన్న ఉద్దేశంతోనే ప్రైవేటు పాఠశాలల బస్సులపై దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడులు వచ్చే వారం రోజుల పాటు కొనసాగుతాయని, అన్ని బస్సులను పరిశీలించిన తరువాతనే తనిఖీలు ఆపుతామని స్పష్టం చేశారు. శుక్రవారం గచ్చిబౌలి, బండ్లగూడ కార్పొరేషన్, రాజేంద్రనగర్, మొయినాబాద్, శంకర్‌పల్లి, చేవెళ్ల ప్రాంతాలలో మా ఎన్‌ఫోర్స్ మెంట్ ప్రతినిధులు ప్రైవేటు పాఠశాలల బస్సులను ఆపి తనిఖీలు చేశారని వివరించారు. 15.సంవత్సరాలు దాటిన బస్సులను, ఫిట్‌నెస్‌లేని బస్సులను ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై తిప్పరాదని హెచ్చరించారు. అనుభవం ఉన్న, 25.నుంచి 60.సంవత్సరాల లోపు వయసున్న డ్రైవర్లు మాత్రమే బస్సులు నడుపాలని ఆదేశించారు. విద్యాలయాల్లో నడుపబడుతున్న ప్రతీ బస్సు సంబంధిత రవాణా కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని సూచించారు. నిబందనలు ఉల్లంఘించి రోడ్లపైకి వచ్చే ప్రైవేటు పాఠశాలల బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం నిర్వహించిన దాడులలో రంగారెడ్డి, మేడ్చెల్, ఉప్పల్ రవాణాశాఖ అధికారులు సీనియర్ ఎంవిఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎంవిఐలు నవీన్, సునీతారెడ్డి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు

**-ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

**సంజీ జీవరెడ్డి నగర్, జూన్ 13 ప్రభాతవార్త :** జులై 1న బల్కంపేట అమ్మవారి కళ్యాణం, 2 వ తేదీన రథోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో అంగరంగ వైభవంగా అమ్మవారి కళ్యాణం నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. అమ్మవారి కళ్యాణాన్ని తిలకించేందుకు నగరం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తారని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ఆలయం ముందు నిర్వహించే అమ్మవారి కళ్యాణాన్ని భక్తులు అందరూ వీక్షించేందుకు విధంగా ఎల్ ఈ డి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా క్యూ లైన్ లలో తోపులాట జరగకుండా పటిష్టమైన భారికేడ్ లను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించే వారికి అవసరమైన వాటర్ వాటర్ ట్యాంకర్ లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ కోసం మూడు షిఫ్ట్ లలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిహెచ్ ఎంసి అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలలో స్ట్రీట్ లైట్ లు అన్ని వెలిగేలా చర్యలు తీసుకోవాలని, కళ్యాణం సందర్భంగా అవసరమైన ప్రాంతాలలో తాత్కాలిక ప్రాతిపదికన లైట్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం సీసీ ఏర్పాటుతో పాటు బందోబస్తు కోసం అదనపు పోలీసు సిబ్బందిని నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కళ్యాణం, రథోత్సవం దృష్టిలో ఉంచుకుని రెండు రోజుల పాటు ట్రాఫిక్ డైవర్షన్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు. వాలంటీర్ లకు ఫోటో గుర్తింపు కార్డులను అందజేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్, దేవాలయ అధికారులకు చెప్పారు. జోగినీలు, శివసత్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రత్యేక సమయాన్ని కేటాయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. 2 వ తేదీన నిర్వహించే అమ్మవారి రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దని పోలీసు అధికారులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆటంకాలు కలగకుండా చెట్ల కొమ్మలను తొలగింపుకు చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలలో 4 హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేయడం తో పాటు అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సాయిబాబా గౌడ్, కార్పొరేటర్ సరళ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్, ఆర్ అండ్ బి ఈఈ రవీంద్ర మోహన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు,జీఎం హరిశంకర్,ఆలయ సూపరింటెండెంట్ హైమావతి, ఎలెక్ట్రికల్ ఏ డి.కిషోర్, స్ట్రీట్ లైట్ డిఈ కిరణ్మయి, శానిటేషన్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, సిఐ శ్రీనాథ్ రెడ్డి, జోగిని శ్యామల,బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు,సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, ప్రవీణ్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, పీయూష్ గుప్తా, బలరాం, ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలకు అండగా ప్రభుత్వం - ఉస్మాన్ బిన్ అల్ హజ్రీ



బుడగజంగం బస్తి ఇండ్ల సమస్య పై రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు.

**మెహదీపట్నం, జూన్ 13, ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఉస్మాన్ బిన్ అల్ అజ్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు బిజ్జ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆసిఫ్ నగర్ మండల రెవెన్యూ అధికారులతో కలిసి బుడగ జంగం బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా బుడగ జంగం బస్తీ వాసులకు పక్కా ఇండ్ల కోసం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మాన్ బిన్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే కాకుండా, ప్రజల అవసరాల కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. బుడగ జంగం బస్తీలో ఇప్పటికే పలుమార్లు పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. పక్కా ఇండ్ల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో స్థానిక బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి శ్రీనివాస్, ఆకుల చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ నాయకులు సంతోష్ గౌడ్ బస్తీ అధ్యక్షులు సిద్దయ్య, కే లక్ష్మణ్, కే రామచందర్ ఉన్నారు.

## కంటోన్మెంట్ సమగ్రాభివృద్ధికి సహకారం



మంచి నీటి కుళాయిని ప్రారంభిస్తున్న బానుక నర్మద మల్లిఖార్జున్

**కంటోన్మెంట్, జూన్ 13 ప్రభాతవార్త:**
కంటోన్మెంట్ సమగ్రాభివృద్ధికి తాను సహకరిస్తానని బానుక నర్మద మల్లిఖార్జున్ పేర్కొన్నారు. శుక్రవారం మడ్‌ఫోర్ట్ మహంకాళీ ఆలయం వద్ద కంటోన్మెంట్ బోర్డు, భారతీయ జనతాపార్టీ సహకారంతో ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయిని ఆమె ప్రారంభించారు. సికింద్రాబాద్ మహంకాళీ జిల్లా బిజెపి స్పోక్స్ పర్సన్ బిఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అరుణ్, మధు, హరిక్రిష్ణ, నీరజ్, వినోద, విజయలక్ష్మీ, రేఖ, వనిత, సబిత తదితరులు పాల్గొన్నారు.

## కుల ధృవీకరణ పత్రాలు త్వరితగతిన అందించండి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న ప్రతినిధులు

**కంటోన్మెంట్, జూన్ 13 ప్రభాతవార్త:**
విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు త్వరితగతిన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జై భీమ్ మాల మహా సంఘం ప్రతినిధులు తహసీల్దార్‌ను కోరారు. శుక్రవారం సంఘం నేతలు నుక్క మధు, రాఘవేందర్ రావు, మల్లేష్‌లు మరేడ్‌పల్లి మండలం తహసీల్దార్‌ను కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి వినతి పత్రం అందించారు. కుల ధృవీకరణ పత్రాలు విషయంలో విచారణ తదనంతరం జారీ ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ధరఖాస్తులు కనిపించడం లేదని మరలా ఇవ్వాలని సిబ్బంది పేర్కొంటున్నారని తెలిపారు. తహసీల్దార్ సంతకం అయిన తరువాత కూడా ఆలస్యం జరుగుతుండడంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. కుల వృవీకరణ పత్రాలు జమకు ఈ నెల 15వ ఆఖరి తేదీ అయిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

### అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి: కార్పొరేటర్

**అల్వాల్, జూన్ 13 ప్రభాతవార్త:** డ్రైనేజీ మరమత్తులు ,రుతుపవనాలు ప్రవేశించిన నేపథ్యంలో ముందుస్తు చర్యలకు సంబంధించి మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ జోనల్ కమీషనర్‌తో చర్చించారు. శుక్రవారం జడ్‌సి అపూర్వ్ చౌహాన్‌ను కలిసిన కార్పొరేటర్ డివిజన్ పరిధిలోని పలు సమస్యలు,అభివృద్ధి పనులు కొనసాగింపుకు సంబంధించిన అంశాలుపై వినతి పత్రం అందించారు. వరద నీటి కాలువలు, బాక్స్ డ్రైన్ నిర్మాణాలను వేగవంతం చేయాలని జితేందర్‌నాథ్ కోరారు. డ్రైన్ అనుసంధానం వాటి మరమత్తులుపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. వర్షం నిలిచే పాయింట్లను ముందుగానే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులుతో పాటుగా కాంగ్రెస్ సీనియర్ నేత బొబ్బిలి సురేందర్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్

**చార్మినార్,జూన్ 13 ప్రభాతవార్త :**
హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రిగా పున: నియమితులైన రాష్ట్ర రావాణా,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శుక్రవారం పాతబస్తీ బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు కలిసి శాలువ కప్పి సన్మానించారు.కాగా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ నెల ఎనిమిదివ తేదీన జరిగిన చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినందుకుగాను పాతబస్తీ దూద్‌బౌలికి చెందిన బత్తిని గౌరీ శంకర్ గౌడ్,బత్తిని అనిరుద్ గౌడ్‌లు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని,సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.

## పంజాగుట్టలో స్కూల్‌కు తాళం ...బయటే కూర్చున్న విద్యార్థులు



**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:**
బడీడుకు వచ్చిన పిల్లలను స్కూళ్లో చేర్పించాలంటూ ఒకవైపు ప్రభుత్వం బడిబాట పేరుతో కార్యక్రమాలు చేపడుతోంది. అయితేఖైరతాబాద్ నియోజకవర్గంలోని ప్రతాప్ నగర్‌లో బస్తీ కమిటీ నేతలకు, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాల యజమాన్యానికి తలెత్తిన వివాదం కారణంగా చిన్నారులు చదువుకుంటున్న బడికి తాళాలు వేయడం వివాదాన్ని రాజేసింది. వివరాల్లోకి వెళ్తే..పంజాగుట్ట, ప్రతాప్‌నగర్ బస్తీలోని రామాలయం ఆవరణలోని జీహెచ్‌ఎంసీకి చెందిన కమ్యూనిటీ హాలులో సుమారు 30 ఏళ్ల నుంచి సుశీలాదేవి మెమోరియల్ స్కూల్ పేరుతో ప్రాథమిక పాఠశాల నడుస్తోంది. వామన్‌రావు సహకారంతో ఈ పాఠశాలలో బస్తీలోని పేద పిల్లలను చేర్చుకుని నాలుగో తరగతి దాకా ఉచితంగా విద్యను అందిస్తున్నారు. అయితే 2018లో వామన్‌రావు మృతిచెందడంతో అమెరికాలో ఉంటున్న ఆయన కుమార్తె మాలతి స్కూల్ బాధ్యతలను చేపట్టారు. గతంలో ఈ స్కూల్‌లో 100 మంది విద్యార్థులు ఉండగా.. ఇప్పుడు 45 మంది విద్యార్థులు మాత్రమే ఉంటున్నారు. అయినప్పటికీ వీరికోసం కొంతమంది టీచర్లను పెట్టి స్కూల్‌ను నడిపిస్తున్నారు. కొత్తగా వచ్చిన నిబంధనల ప్రకారం స్కూల్‌కు ప్రభుత్వ గుర్తింపు తప్పనిసరి అని చెప్పడంతో సుశీల వామన్‌రావు ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో సంస్థను రిజిస్ట్రేషన్ చేసి పాఠశాలను నడిపిస్తున్నారు.ఇదిలా ఉంటే స్కూల్ నిర్వాహకులు, బస్తీ కమిటీ పెద్దలకు మధ్య ఇటీవల వివాదం తలెత్తింది. దీంతో తమ బస్తీ అవసరాల కోసం ఏర్పాటైన కమ్యూనిటీ హాలులో స్కూల్ నడిపించేందుకు వీల్లేదని బస్తీ కమిటీ నేతలు పట్టుబట్టారు. ఆ స్కూల్‌లోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని స్కూల్ నిర్వాహకులకు లేఖ రాశారు. తమకు కొంచెం సమయమిస్తే.. అనుకూలమైన చోటు దొరకగానే ఖాళీ చేస్తామని స్కూల్ నిర్వాహకులు బదులిచ్చారు. కానీ స్కూల్ నిర్వాహకుల మాట వినిపించుకుని బస్తీ కమిటీ పెద్దలు..వారం క్రితం కమ్యూనిటీ హాలుకు తాళం వేశారు. వేసవి సెలవులు ముగియడంతో గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో స్కూల్‌కు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు కమ్యూనిటీ హాలుకు భారీ తాళం కనిపించింది. దీంతో పిల్లలను బయటే కూర్చొబెట్టి పాఠాలు చెప్పారు. ఈ వ్యవహారం గమనించిన విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసులు, మీడియాకు సమాచారం అందించారు.కమ్యూనిటీ హాలుకు వచ్చిన పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ శోభన్‌తోపాటు ఇతర సిబ్బంది బస్తీ కమిటీ పెద్దలతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే చట్టపరంగా చూసుకోవాలి తప్ప పిల్లల ను రోడ్డున పడేసే హక్కులేదని తేల్చి చెప్పారు. వెంటనే తాళాలు తీయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతోబస్తీ కమిటీ నేతలు తాళాలను తొలగించారు. రామాలయం ఆవరణలో క మ్యూనిటీహాల్‌ను తాత్కాలికంగా తామే స్కూల్ కోసం ఇచ్చామని, అయితే బస్తీవాసుల అవసరాలకు ఉపయోగిం చకుండా ప్రైవేటు స్కూల్ ఏర్పాటు చేసి రిజిస్టర్ చేసు కోవడంతోనే తాము తాళాలు వేశామని బస్తీ కమిటీ నేత లు తెలిపారు. ఈ వ్యవహారంపై జీహెచ్‌ఎంసీతో పాటు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తామని వారు పేర్కొన్నారు.

## బస్సు ఛార్జీల పెంపు "ప్రజాస్వామ్య విరుద్ధం




శుక్రవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ బస్‌భవన్ ముందు ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 20 బస్సు ఛార్జీల పెంపు "ప్రజాస్వామ్య విరుద్ధం మరియు అశాస్త్రీయం" అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులూ విజయ్ మల్లంగి మండిపడ్డారు. అధిక బస్సు ఛార్జీల పెంపు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల భారాన్ని పెంచుతుందని, ఇది పేదలపై పెను భారాన్ని మోపుతుందన్నారు. శుక్రవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ బస్సు భవన్ వద్ద శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ బస్సు ఛార్జీల పెంపుపై ఆప్ రాష్ట్ర నాయకులూ టి. రాకేష్ సింగ్ నేతృత్వంలో ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణులు తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా హాజరైన విజయ్ మల్లంగి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు వివక్షతతో కూడుకున్నవని, మహిళలకు బస్సు ప్రయాణాన్ని ఉచితం చేసి పురుషులకు బస్సు చార్జీలు రెట్టింపు చేయడం మహిళల ఉచిత బస్సు ప్రయాణాల వాగ్దానానికి ద్రోహం అని ఆగ్రహం వ్యక్తం చేసారు. సాధారణ ప్రజల ప్రయోజనం కోసం రవాణా సేవ అందించబడినందున, ఎలాంటి లాభాలను ఆశించకుండా ప్రజల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వమే ఆర్టీసీ అదనపు ఖర్చును భరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మర్చిపోయి ప్రజలపై భారీ ఛార్జీలు విధించడం సిగ్గు చేటన్నారు. పరిపాలనా మార్పులు తీసుకురావడం మరియు ప్రభుత్వమే ఎలక్ట్రిక్ బస్సులను నడపడం ద్వారా నష్టాన్ని తగ్గించాలని అన్నారు. ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును వెంటనే ఉపసంవరించుకోవాలని లేనిపక్షంలో తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని విజయ్ మల్లంగి హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో ఆప్ నేతలు సుధారాణి, డా.లక్ష్య నాయుడు, బాబూలాల్ పవార్, రాకేష్ రెడ్డి, ఆఫస సలాం, జావీద్ షరీఫ్, ఎండి. సోహైల్, ఎండి. షాబాజ్, డి. తివారి, రెహెమాన్ షరీఫ్, జుహీ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వైద్య సమస్యలపై అవగాహన పెరగాలి



వివిధ రంగాలకు చెందిన వారిని సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:** నేడు సామాజిక రుగ్మతలు పై అవగాహన లేకపోవటం పెద్ద సమస్య కాగా వైద్య పరంగా ఎక్కువ మందికి కనీసం తమకు ఉన్న అనారోగ్యం పై ఆలోచన కూడా లేని పరిస్థితి ఉందని శాసన మండలి సభ్యులు సురభి వాణీ దేవి అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ రాగ సప్త స్వరం నాలుగు దశాబ్దాల వేడుకల సందర్భంగా మానేపల్లి జ్యూలర్స్ సహకారం తో వైద్య విద్యా రంగాలకు చెందిన ప్రముఖులచే అవగాహన ప్రసంగాలు ఏర్పాటు చేశారు. డాక్టర్ విజయ భాస్కర్ మోకాళ్ళ నెప్పులు, డాక్టర్ రమ్య రొమ్ము క్యాన్సర్ సమస్యలపై, డాక్టర్ జ్యోత్స్న రావు న్యూక్లియర్ వైద్య విధానం పై, సర్వ మంగళ విద్యా విధానం పై, డాక్టర్ శరత్ జ్యోత్స్న రాణి పిల్లల పెంపకం పై, పద్మావతి గృహ హింస పై, డాక్టర్ పద్మా వీరపనేని స్త్రీ సమస్యలు పై ఆసక్తికర ప్రసంగాలు చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాణీ దేవి పాల్గొని ప్రసంగకర్తలను సత్కరించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ఆరోగ్యంపట్ల కనీసం అవగాహన వుంటాం లేదని అవేదన వ్యక్తం చేశారు. సామాజిక రుగ్మతలు పై పోరాటంకు విద్య ప్రధానమని చెప్పారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ రాగసప్త స్వరం పేరుకు తగినట్లు ఏడుగురు ప్రముఖులు ప్రశంగాలు ఏర్పాటు చేసి నాలుగు దశాబ్దాల వార్షిక వేడుక అర్థవంతంగా నిర్వహించిందని అభినందించారు. వేదికపై జీవిత బీమ సంస్థ సుబ్రహ్మణ్యం,యూనియన్ బ్యాంక్ శ్రీనివాస్, ఆధ్యాత్మిక వేత్త రామ కృష్ణ, గాయని శ్రీమణి, వంశీ రామరాజు తదితరులు పాల్గొనగా సంస్థ అధ్యక్షులు వివిఎస్.రాజ్య లక్ష్మి స్వాగతం పలికారు. తొలుత ఆమని బృందం సినీ గీత విభావరి కట్టుకుంది.

## బంజారాహిల్స్ హాస్పిటల్‌లో దారుణం..

-కడుపునొప్పితో చికిత్సకోసం వచ్చిన గర్భిణి మృతి

**పంజగుట్ట, జూన్ 13 (ప్రభాతవార్త):** కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న విమలాకుమారి ఏడు నెలల గర్భిణి. కడుపునొప్పితో బాధపడుతున్న ఈమెను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న భర్తఈ నెల 10న బంజారా హిల్స్ రోడ్డు నంబర్ 1 లోనని కేర్ ఆసుపత్రిలో చేర్పించాడు. అల్ట్రాసౌం డ్ స్కాన్ చేసిన ఆసుపత్రి గైనకాలజిస్ట్ రజని ఇద్దరు కవల పిల్లలలో ఓ పాపా చనిపోయిందని చెప్పారు. ఆరోగ్య భద్రతనుంచి అప్రూవల్ రాకపోవడంతో మూడు లక్షల రూపాయలు చెల్లించాలని చెప్పడంతో కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు చెల్లించారు.బుధవారం ఉదయం విమలకుమారికి శస్త్రచికిత్స నిర్వహించి గర్భంలో కవల పిల్లల్లో మృతి చెందిన ఒక పాపను, ప్రాణాలతో ఉన్న ఒక బాబును బయటకు తీశారు.అయితే బాబు ప్రాణాలతో ఉన్నాఆరోగ్య పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో ఐసీయూలో ఉంచారు. మృతి చెందిన పాప అంత్యక్రి యలను నిర్వహిస్తుండగానే ఆసుపత్రి సిబ్బంది మరోసారి ఫోన్ చేసి మీ భార్య పరిస్థితి బాగోలేదని వెంటనే రావాలని సూచించారు.ఆ తర్వాత అదేరోజు రాత్రి 7.30 గంటల సమయంలో విమలకుమారి మృతి చెం దిందని కుటుంబ సభ్యులకు ఆసుపత్రి వారు తెలిపారు. దీంతో షాక్‌కు గురైన భర్త ఖైరతాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.సరైన సమయంలో చికిత్స అందించకపోవడం వల్లే కవల పిల్లలకు జన్మనివ్వాల్సిన తన భార్య మృతి చెందారని, ఇందుకు కారణమైన గైనకాల జిస్ట్, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## లాలాపేట్ విజయ డెయిరీలో బాయిలర్ పేలుడు

**తార్నాక, జూన్ 13 ప్రభాతవార్త :** లాలాపేటలోని తెలంగాణ విజయ డెయిరీలో శుక్రవారం బాయిలర్ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన ఒకరితోపాటు మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. డెయిరీలోని బాదం మిల్క్ బాయిలర్ నిలిపివేసిన తర్వాత 20 నిమిషాలు దాని మూతను తెరవకూడదని తోటి కార్మికులు చెబుతున్నారు. కానీ ఈ ఘటనలో సమయం పూర్తికాకముందే 12 ఏళ్ల అనుభవం ఉన్న రవి బాయిలర్ మూత తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. బాయిలర్ మూత తిరగడంతో ఆ మూత గాజుది కావడంతో గాజు పగిలి చెల్లాచెదురు కావడంతో పాటు లోపలి నుంచి ఒక్కసారి ఆవిరి బయటకు రావడంతో రవితో సహా అక్కడే ఉన్న మీరజ్, చంద్రయ్య, మరో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన రవిని డీఆర్డీవో అపోలో ఆసుపత్రికి తరలించగా, మిగిలిన వారిని నాచారం ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. దాదాపు 50 శాతం కాలిన గాయాలైన రవి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తోటి కార్మికులు చెబుతున్నారు. రవి గత 12 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు ఎవరూ నోరు మెదపడం లేదు. భోజన విరామ సమయం కావడంతో కార్మికులు ఎవరూ పెద్దగా లేని సమయంలో బాయిలర్ పేలడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది.

## తొలగించిన 26 కులాలను బిసి జాబితాలో చేర్చాలి

**కెపిహెచ్చి కాలనీ, జూన్ 13, ప్రభాతవార్త**
ఖైరతాబాద్‌లో గల బిసి కమిషనర్ ఆఫీస్‌లో కమిషనర్‌ని కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాల వారిని తిరిగి బీసీ జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషనర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరుతూ కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ 14.08.2014 జిఓఎంఎస్ నంబర్ 3 ద్వారా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 కులాలను బీసీ జాబితాలో నుండి తొలగించడం జరిగిందన్నారు. ఈ 26 కులాల వారు ఆర్థికంగా వెనుకబడిన వారు వీరిలో ఆటో రిక్షా కార్మికులుగ, హమాలిలుగ, నిర్మాణ రంగ కార్మికులుగ, వీధి వ్యాపారులుగ వివిధ వృత్తులతో జీవనం సాగిస్తున్నారని, బీసీ జాబితా నుండి తొలగించడం వల్ల వీరికి ఆర్థిక ఉపాధి, ఉద్యోగాలు, పిల్లలకు విద్యా అవకాశాలు కోల్పోయి గత 11వ సంవత్సరాలుగా వీరికి అన్యాయం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం 26 కులాలు వారు నిస్సహాయులై దయనీయ స్థితిలో ఉన్నారని, వీరిని తిరిగి బిసి కులాల జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ తరఫున కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఎన్.నాగేంద్ర, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పోలిబోయిన శ్రీనివాస్, మాధవ్ పులగం సుబ్బు, పుష్పలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలోని నాలాలన్నింటిని శుభ్రం చేస్తాం : కమిషనర్

- వరద నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కాలనీ వాసుల వినతి



మణికొండ స్పెక్ట్రం విల్లాస్ వద్ద జరుగుతున్న నాలా పరిశుభ్రత పనులను పరిశీలించిన కమీషనర్ ప్రదీప్ కుమార్, ఆల్ కాలనీ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ తదితరులు.

**నార్సింగి, జూన్ 13 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నాలాలన్నింటిని శుభ్రం చేస్తున్నామని కమీషనర్ ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. గతంలో ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం వెళ్లి వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని నాలాలు, వరద నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు విన్నవించుకున్నారు. కాలనీ ప్రతినిధుల బృందం అభ్యర్థన మేరకు స్పందించిన కమీషనర్ ప్రదీప్ కుమార్ శుక్రవారం స్పెక్ట్రమ్ విల్లాస్ సమీపంలోని నాలా వద్ద పరిశుభ్రత పనులు ప్రారంభించారు. ఈ పనులను కమీషనరత్ పాటు ఆల్ కాలనీస్ అధ్యక్షులు వంశీ, వివిధ కాలనీల ప్రతినిధుల బృందం దగ్గరుండి పరిశీలించారు. శనివారం ఇదే పని ఈవివి కాలనీలో కొనసాగుతుందని కమీషనర్ ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు దూరం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు. మున్సిపల్ పరిధిలోని ఏ ప్రాంతానికి చెందిన వారైనా తమ ఇబ్బందులను నేరుగా మున్సిపల్ కార్యాలయంకు వచ్చి చెప్పాలని, వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామన్నారు. ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ మాట్లాడుతూ కాలనీలలోని ప్రజలంతా సకాలంలో ఆస్థిపన్నులు చెల్లిస్తున్నారని, అదే విధంగా వారికి మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో వరద నీరు లోతట్టు ప్రాంతాలలోకి వచ్చి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తుందని, ఈ సారి ఆ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నాలాల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తే వరదనీరు సులువుగా దిగువ ప్రాంతాలకు వెళ్తుందన్నారు. ఎక్కడ వరద నీరు, నాలా ఇబ్బందులు ఉంటే ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ దృష్టికి తీసుకు రావాలని వంశీ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ఈవివి కలనీ అధ్యక్షులు రావి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే తలసాని



అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తలసాని.

**బేగంపేట జూన్ 13,ప్రభాతవార్త**
నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం బేగంపేట డివిజన్ లో పర్యటించి 76లక్షల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు.ముందుగా స్విమ్మింగ్ ఫూల్ లో 48లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న షెడ్ నిర్మాణం,ఎస్ఎస్ ఫ్లోరింగ్ ,పెయింటింగ్ తదితర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసారు.అనంతరం పాటిగడ్డ పార్కువద్ద 19.50లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న గేట్ ఏర్పాటు టాయ్‌లెట్ల నిర్మాణం ఎస్ ఎస్ ఫ్లోరింగ్ పనులకు శంఖుస్థాపన చేసారు .అదే విధంగా వికార్ నగర్ లో 8.50లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ స్విమ్మింగ్ ఫూల్‌కు వచ్చే ,పాటిగడ్డ పార్కులో కరాటే నేర్చుకునేందుకు వచ్చే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారికి కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.వికార్ నగర్‌లోని కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ లైన్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు.రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి,మాజీ కార్పొరేటర్ అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్,డీసీ డాకు నాయక్,ఈఈ సుబ్రమణ్యం,వాటర్ వర్క్స్ డీజీఎం ఆశీష్, శానిటేషన్ డీఈ వెంకటేష్,ఎలక్ట్రికల్ ఏడీఈ శివ దుర్గా ప్రసాద్,కిషోర్,బీఆర్ఎస్ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,ఆకుల హరికృష్ణ,నాయకులు శ్రీహరి,నరేందర్ రావు నాయి.శేఖర్, శ్రీనివాస్‌గౌడ్,ఆరీఫ్,కిషోర్,అఖిల్,మెయినోద్దీన్,గిరి,నాగరాజు నాని తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా సిద్ది బుద్ధి సహిత గణపతి కళ్యాణం



**చార్మినార్,జూన్ 13 ప్రభాతవార్త :** పాతబస్తీ దూద్‌బౌలిలోని శ్రీ సిద్ధి బుద్ధి సమేత గణపతి స్వామి,శ్రీ సీతారామ వీరాంజనేయ స్వామి వార్ల దేవస్థానముల వార్షిక బ్రహ్మోత్సవాలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.గురువారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఈ నెల 18వ తేదీ వరకు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం మందిరంలో శ్రీ సిద్ధి బుద్ధి సహిత గణపతి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.దూద్‌బౌలి,ఉందాబజార్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయం వంశ పారంపర్య ధర్మకర్త శ్రీనివాసాచారి,కమిటి సభ్యులు మహేశ్వరం నాగేశ్వరచారితో పాటు పలువురు పాల్గొన్నారు.కాగా శనివారం ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం జరుగుతుందని దేవాలయం వంశ పారంపర్య ధర్మకర్త శ్రీనివాసాచారి తెలిపారు.

### విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



మణికొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న మాజీ వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డిలు.

**నార్సింగి, జూన్ 13 ప్రభాతవార్త :** మణికొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. వారి చేతులు పట్టుకొని పలకలపై ఓంకారంను దిద్దించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు, ఆర్థికంగా స్థిరపడ్డ వారు చేయూతనిచ్చేందుకు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం నుంచి పాఠ్యపుస్తకాలు వచ్చాయని, స్కూల్ బ్యాగులు, కంపాక్స్‌లు, ప్యాడ్‌లు, నోటు పుస్తకాలు వంటివి అందించేందుకు దాతలు ముందుకు రావాలని అభిప్రాయపడ్డారు. రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేదల బిడ్డలే సర్కారు బడులలో చదువుకుంటారని, చదువుపై ఆసక్తి ఉన్నా, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలా మంది విద్యార్థులు మధ్యలోనే చదువులు మానుకుంటున్నారని, ఇలాంటి వారికి మనం చేసే చిరు సహాయం మంచి జీవితంను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాంగ్యానాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లి,అక్క పోరు భరించలేక వివాహిత ఆత్మహత్య...

**జీడిమెట్ల, జూన్ 13, ప్రభాతవార్త :**
ఆస్తి విషయంలో సొంత తల్లి, అక్క పోరు భరించలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం రేకెత్తించింది. పోలీసుల కథనం ప్రకారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ దగ్గర పనిచేస్తున్న జలంధర్ రెడ్డితో రూప (35)కు వివాహం జరిగింది. వీరు కుటుంబంతో సూరారంలోని ప్రియాంక నగర్‌లో నివాసం ఉంటున్నారు. వివాహ సమయంలో కట్న కానుకలుగా కొంత పొలాన్ని కట్నంగా ఇచ్చారు. తండ్రి చనిపోవడంతో కన్నతల్లి ఇచ్చిన ఆస్తి తిరిగి ఇవ్వాలని చెప్పడంతో గొడవలు మొదలయ్యాయి. కన్నతల్లి నుండి పోరు భరించలేక తీవ్ర మనస్థాపానికి గురైన రూపా శుక్రవారం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రవాణా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు



రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బోకే అందజేస్తున్న బి.వెంకటేశం, మారయ్య

**సైఫాబాద్, జూన్ 13 ప్రభాతవార్త:** కేవలం శ్రమశక్తిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది రవాణా కార్మికుల సంక్షేమ కోసం రాష్ట్రప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ విషయంపై త్వరలో సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి సంక్షేమ బోర్డుతోపాటు ఇతర సమస్యలను కూడా చర్చించి పరిష్కారిస్తామని చెప్పారు. జిహెచ్ఎంసి, ఓఆర్ఆర్ పరిధిలో పరిధిలో కొత్తగా ఆటోరిక్షాలకు పర్మిట్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం జివొ జారీ చేసినందుకు గాను శుక్రవారం తెలంగాణ ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జెఎసి కన్వీనర్ బి.వెంకటేశం, నేతలు వి.మారయ్య, వెంకటేశ్వర్లు తదితరులు మంత్రిని కలిసి బోకె అందించి శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోలను నమ్ముకుని కుటుంబాలను పోషిస్తున్న ఆటో కార్మికుల భవిష్యత్తు ప్రస్తుతం అగమ్యగోచరంగా మారి ఒదని, బతుకులు భారంగా మారాయని, పెరిగిన అన్ని ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలను పెంచాలని, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి : ఇంద్రా శేఖర్

**సైఫాబాద్, జూన్ 13 ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతకు కేవలం దరఖాస్తులకే పరిమితం కాకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేయాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రా శేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడిక్కడ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దరఖాలు తీసుకోవడం తప్ప అమలుకు ఏదినోచుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించడానికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 50 వేల నుంచి 5 లక్షల వరకు రుణాలు ఇస్తామని ప్రకటించిందని, ఇందుకు 6 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీంతో రాష్ట్రంలోని 16 లక్షల 26 వేల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటి నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తామని, నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి వాయిదా వేసిందని ఆరోపించారు. ప్రభుత్వం వాయిదాల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ నేతలుగంథపు లక్ష్మీనారాయణ,పి.సురేష్‌జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



అహ్మదాబాద్ బోయింగ్ డ్రీమ్ లైనర్ ప్రమాద మృతులకు ఆత్మశాంతి చేకూరాలని కొవ్వొతుల ర్యాలీ నిర్వహించిన గాంధీ జూడాలు, తెలంగాణ జూడాల సంఘం సభ్యులు

## పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి : శ్రీనివాస్


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పోల్కం శ్రీనివాస్

**మలక్ పేట ,జూన్ 13, ప్రభాతవార్త:** జలమండలి విభాగంలో పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ జలమండలి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జేఏసీ మీడియా ఇంఛార్జ్ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. జలమండలిలో పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని కోరుతూ పోల్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగర ఇంచార్జ్ మంత్రి ఫోన్ నెంబర్ ప్రభాకర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే రూ. 8.50 కోట్లు విడుదల చేయాలని లేనిపక్షంలో జలమండలి ఎండి కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ఎండి కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిఖిల్, పోల్కం వినయరాజ్, శివకుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలంటూ ఎంపి ఈటెల రాజేందర్ కు వినతి



**నేరేడ్ మెట్, జూన్ 13,ప్రభాతవార్త :** మల్కాజ్గిరి నియోజకవర్గంలోని నేరేడ్మెట్ డివిజన్ లో ఉన్న ప్రభుత్వ భూమిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు సీనియర్ బి జె పి నాయకులు ఉపేందర్ రెడ్డి డివిజన్ నాయకులతో కలసి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతిపత్రాన్ని అందించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ లేని దృష్ట్యా, నేరెడ్ మెట్ డివిజన్ అమ్ముగూడలో ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది అని చెప్పడం జరిగింది. ఎంపీ సానుకూలంగా స్పందించి , వెంటనే కలెక్టర్‌తో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీజేపీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, మల్లిక, శ్యామ్, అకారం సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేరేడ్‌మెట్ చౌరస్తాలో కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**నేరేడ్ మెట్,జూన్ 13 ప్రభాతవార్త :** మాజీ మంత్రతి కేటీఆర్ సిఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మల్కాజ్గిరి సర్కిల్ లోని నేరేడ్మెట్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మైనము పల్లి హన్మాంత రావు ఆదేశాల మేరకు 136 డివిజన్ కాంగ్రెస్ మాజీ కౌన్స్ లర్ లు ఎస్ ఆర్. ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, చిత్రగోకుల్ ఆధ్వర్యంలో కేటీఆర్ ను వెంటనే అరెస్ట్ చేయాలని నినాదాలతో అయన దిష్టి భొమ్మ నేరేడ్మెట్ ఎక్స్ రోడ్ లో దహనం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్,రాఘవన్ ,కుట్టి శీను,ఆంద్రూస్ ,సాయి,కిషోర్,ప్రభ , డివిజన్ ప్రెసిడెంట్, రాజలింగం వర్కింగ్ ప్రెసిడెంట్ పి యాది, జనరల్ సెక్రెటరీ బబ్లు, వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ మహేష్ మోహన్ సాయి నరేష్ భాష సాయి సోషల్ మీడియా కృష్ణ,మధుర నగర్ శంకర్రావు,రాజేష్,బాల,నారాయణరెడ్డి కనకరాజు మహిళా నాయకురాలు సుధా, యాప్రాల్ సుధా, మల్లికా, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆషాడ మాసం బోనాలకు ప్రత్యేక నిధులు ఇప్పించాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి



**నేరేడ్ మెట్ జూన్ 13 ప్రభాతవార్త :**

ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మల్కాజ్గిరి నియోజకవర్గం లో ఉన్న వివిధ ఆలయాల కమిటీ సభ్యులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలసి ఆషాడమాసం బోనాలకు ప్రత్యేక నిధులు ఇప్పించాలని వినతి పత్రాలను అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులకు తెలియజేసి నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, జేసీ వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, ఫరీద్, జెకె సాయి గౌడ్, బాలకృష్ణ, శంకర్, శ్రీనివాస్, గణేష్, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం డివిజన్ అభివృద్దే లక్ష్యం : కార్పొరేటర్ రాగుల


క్రిస్టియన్ కాలనీలో సి.సి.రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రాగుల.

**వనస్థలిపురం. జూన్.13.ప్రభాతవార్త**

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ,హస్తినాపురం ఈస్ట్ కాలనీలకు సంబంధించి రూ.55 లక్షల వ్యయం తో నిర్మిచనున్న సి.సి. రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ కాలనీ ,హస్తినాపురం ఈస్ట్ కాలనీలకు సంబంధించిన లింక్ రోడ్డు నిర్మాణం తో కాలనీ వాసుల సమస్య తీరుతుందన్నారు.కాలనీ వాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కాలనీలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కాలనీ,హస్తినాపురం ఈస్ట్ కాలనీల అధ్యక్షులు హరింధర్ రెడ్డి,భూపతి రెడ్డి అసోసియేషన్ ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి,రామ చంద్ర రెడ్డి,శేఖర్ గౌడ్, శంకర్,ఏ.ఈ. విగ్నేశ్వరి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.


గాంధీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

# సాహెబ్ నగర్ స్మశానవాటిక గేటును తూర్పు ఈశాన్యం వైపు మార్చాలి

**వనస్థలిపురం. జూన్.13.ప్రభాతవార్త.** బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని సాహెబ్ నగర్ స్మశానవాటిక గేటును తూర్పు ఈశాన్యం వైపు మార్చాలని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి ,జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు భావన శ్రీనివాస్, గోపాల్ దాస్ లతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి వివరించారు. సాహెబ్ నగర్ శ్మశాన వాటిక గేటు ప్రధాన రహదారి గుండా 11 కాలనీల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని వివరించారు. శ్మశాన వాటిక కు నిత్యం అంత్యక్రియలు వచ్చే వాహనాల మూలంగా ట్రాఫిక్ జామ్ అయి కాలనీవాసులు, స్కూల్ వ్యాను పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. శ్మశాన వాటిక గేటును దక్షిణ ముఖం నుండి తూర్పు ఈశాన్యం వైపు మార్చితే వాహనాల పార్కింగ్ కు సులబతరంగా ఉంటుందన్నారు.కాలుష్య నియంత్రణకై గత 16 ఏళ్లుగా జాగృతి అభ్యుదయ సంఘం కృషి


కాలుష్య నియంత్రణ ప్రచార పోస్టర్ ను ప్రదర్శిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, భావన శ్రీనివాస్‌లు

చేస్తున్నదని ఎమ్మెల్యే కలెక్టర్ కు చెప్పడంతో, కలెక్టరు జాగృతి ప్రతినిధులను అభినందించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ తెలిపినట్లు భావన శ్రీనివాస్ తెలిపారు.

# బ్రహ్మోత్సవాలలో గరుడ ఇష్టి హోమం

**ఎల్.బి.నగర్, జూన్ 13 ప్రభాతవార్త:**

సత్యనారాయణస్వామి దేవాలయం బ్రహ్మోత్స వాలలో భాగంగా శుక్రవారం గరుడ ఇష్టి హోమం కార్యక్రమం వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గడ్డిఅన్నారం డివిజన్ లలితనగర్ కాలనీ శ్రీవీర వెంకటసత్యనారాయణస్వామి వారి దేవాలయం 23వ వార్షిక బ్రహ్మోత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా అగ్ని ప్రతిష్టాపన, గరుడ ప్రసాదం, త్యాగశాల ప్రవేశం ధ్వజారోహణం, మూలమంత్ర హోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి బ్రహ్మోత్స వాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ దేవరం లింగారెడ్డి,


బ్రహ్మోత్స వాల్లో పాల్గొన్న కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

పూర నరసింహగుప్తా, చక్కిలం రమణయ్య, వక్కలంక శ్రీనివాస్‌రావు, చిదర నాగేందర్, బచ్చు సత్యనారాయణ, ప్రొద్దుటూరి కుమారస్వామి, పాల్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జైలు పాలైన యువకులకు న్యాయ సహాయం అందిస్తాం: అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, జూన్ 13 ప్రభాతవార్త:**

బక్రీద్ సందర్భంగా వధించిన పశు కళేబరాలను పెద్ద ఎత్తున తరలిస్తున్న డిసిఎంలను అడ్డుకున్నందుకు అక్రమ కేసులు బనాయించి జైలు పాలుజేసిన అమాయక యువకులకు అండగా బిజెపి నిలిచి వారికి చట్టపరంగా న్యాయ సహాయం అందిస్తుందని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ స్పష్టం చేశారు. గత ఆదివారం జల్‌పల్లికి అనుకొని ఉన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కిందకు వచ్చే లక్ష్మీగూడ ప్రాంతం గుండా జల్‌పల్లి వైపు డిసిఎంలలో జంతు కళేబరాలను భారీ ఎత్తున్న తరలిస్తుండగా గమనించిన యువకులు అడ్డుకోగా వారిపై అక్రమ కేసులు పెట్టి చంచల్‌గూడ జైలుకు పంపారని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం జల్‌పల్లికి వచ్చిన ఆయన బాధిత యువకుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైలు పాలైన యువకులను చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి చంచల్‌గూడ జైలులో పరామర్శించామని తెలిపారు. అయితే వారికి పార్టీ అండగా నిలిచి వారికి న్యాయ సహాయం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒత్తిడిలకు లొంగి


అక్రమ కేసులతో జైలు పాలైన జల్‌పల్లి యువకుల కుటుంబాలను పరామర్శిస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

అమాయకులపై కేసులు పడితే బిజెపి చూస్తూ ఊరుకోదనీ ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించేందుకు సిద్ధమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి బిజెపి అధ్యక్షుడు మనోజ్, సీనియర్ నాయకులు శాంతకుమార్, గొరిగె మల్లేష్ కురుమ, నర్సింగ్‌గౌడ్, సంతోష్, గొరిగే శ్రీకాంత్, శివగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, షేర్ సింగ్, హరికృష్ణ, శివ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన నలుగురి అరెస్ట్

**మలక్ పేట ,జూన్ 13, ప్రభాతవార్త:** అపార్ట్మెంట్ యజమానులపై బిల్డర్ అనుచరులు దాడి చేసిన సంఘటన మలక్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. దాడికి పాల్పడిన సంఘటనలో నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... మలక్ పేట ఆస్మాన్ ఘాడ్ లోని ఎలైట్ హిల్స్ రెసిడెన్సి అపార్ట్మెంట్స్ వద్దకు అపార్ట్మెంట్ బిల్డర్ మసీయుద్దీన్ ఖాన్ తన అనుచారులు ఖలీమ్ ఖాన్ తో పాటు మరో ముగ్గురిని పంపించడం జరిగింది. అపార్ట్మెంట్ ఆవరణలో నిబంధనలు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలను చేపట్టడడానికి ప్రయత్నించగా అపార్ట్మెంట్ వాసులు కోర్టును ఆశ్రయించడం జరిగింది. అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో అక్రమ నిర్మాణాలను ఆపి వేయించడానికి జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది అపార్ట్మెంట్ వద్దకు రావడం జరిగింది. ఈ క్రమంలో బిల్డర్ అనుచారులు అపార్ట్మెంట్లో నివసిస్తున్న బ్రహ్మానందం అనే వ్యక్తిని దూషించి దాడికి పాల్పడ్డారు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. అపార్ట్మెంట్ మహిళలు అతని కాపాడడానికి ప్రయత్నించారు. స్థానికులు పెద్ద ఎత్తున రావడంతో దాడికి పాల్పడిన వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా అందులో ఒకరిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అపార్ట్మెంట్ నివాసి కామేశ్వరి (74) ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దాడికి పాల్పడిన ఖలీల్, ఇశాఖ్, హర్షద్ , జావిద్ లను అరెస్ట్ చేశారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**మలక్ పేట,జూన్ 13, ప్రభాతవార్త:** పురుగుల మందు సేవించి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... ముసారంబాగ్ లో నివసిస్తున్న సందీప్ (35) పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీంతో కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన ప్రాంతానికి విచ్చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాధితుడికి ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పరామర్శ


బ్రహ్మానందంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**సైదాబాద్, జూన్ 13 ప్రభాతవార్త:** వెంకటాద్రినగర్‌లోని రాక్‌హిల్స్ అపార్ట్‌మెంటు నివాసి బ్రహ్మానందంపై కొందరు దాడికి పాల్పడడంతో గాయాలకు గురై సైదాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను శుక్రవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు నిరంజన్ యాదవ్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ అపార్ట్‌మెంటులోని అక్రమ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నాడని, బ్రహ్మానందంపై కొందరు దాడికి పాల్పడ్డారని, ఈ సంఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## 15న నాట్యకేలి పేరుతో కూచిపూడి నృత్యం పై క్విజ్ పోటీలు

**మల్కాజ్గిరి జూన్ 13 ప్రభాతవార్త**

మంజీరా కూచిపూడి నృత్య అకాడమీ, తెలంగాణ ప్రభుత్వం భాషా మరియు సాంస్క ృతిక శాఖతో కలిసి కూచిపూడి నృత్యంపై క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లు కూరటర్ జె. రేణుక ప్రభాకర్ పేర్కొన్నారు.కూచిపూడి నృత్యం గురించి మంజీర అకాడమీ మల్కాజ్‌గిరిలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణంగా నృత్యం కేవలం అభినయము అనే భావన ప్రజల్లో ఉందని పేర్కొన్నారు.కానీ అది డిప్లొమా, బిఎ, ఎంఎ, ఎం ఫిల్, పిహెచ్‌డి (డాక్టరేట్) కోర్సు లతో కూడిన పరీక్ష వంటి వివిధ దశలను కలిగి కూచిపూడి నృత్యం ఉంటుందని అన్నారు. పరీక్షలో ప్రాక్టికల్ మరియు థియరీ ఉంటాయి అని అన్నారు. ప్రస్తుతం ఈ క్విజ్ థియరీ పార్ట్ ప్రోగ్రామ్ ను డాక్టర్ ప్రొఫెసర్ భగవతుల సేతురాం ఆశీస్సు ల కింద జరుగుతుందన్నారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, డాక్టర్ మామిడి హరికృష్ణ, డైరెక్టర్ తెలంగాణ ప్రభుత్వం సంస్క ృతి మరియు భాషా విభాగం, డాక్టర్ ప్రసన్న రాణి, రిప్యూటెడ్ నృత్య ప్రముఖులు సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కూచిపూడి డాన్స్ క్విజ్ కార్యక్రమాన్ని ఈనెల 15 న దీన్ దయాల్ నగర్ లోని కల్పతారు పాఠశాల లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డా.సురక్షిత్‌కు సత్కారం


హీరో శోభన్ బాబు మనుమడు డాక్టర్ సురక్షిత్ ని సన్మానిస్తున్న మేడిపల్లి మాజీ సర్పంచ్ కుతాటి నర్సింహ్మా ,వెంకట్రావు తదితరులు

**మేడిపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:**

ఆంధ్రుల అందాల నటుడు శోభాన్ బాబు మనువడు డా. సురక్షిత్ బత్తిన ను శోభన్ బాబు అభిమానులు ఘనంగా సన్మానించారు. గైనకాలజీలో వైద్య విధులు నిర్వర్తిస్తూ అరుదైన శస్త్ర చికిత్స చేసి భారీ సిస్ట్ ఉన్న గర్భాశయాన్ని తొలగించి వైద్యరంగంలో తనదైన శైలీలో అద్భుతం సృష్టించి న డా. సురక్షిత్ ఇటీవల దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేడిపల్లి శోభన్ బాబు సేవ సమితి అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కూతాడి నర్సింహ బృందం చెన్నైలో ఆయన నివాసంలో కలసి సత్కారించారు. అనంతరం శోభన్ బాబు కుటుంబ సభ్యులను కలసి అభిమాన నటుడికి ఆయనకు ఉన్న ఆత్మీయతను గుర్తుచేసుకున్నారు. తన కుటుంబ సభ్యులను సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంచాలని భావించిన కాని సురక్షిత్ తాతకు తగ్గ మనువడిగా వైద్య వృత్తిలో ఖిట్రూ 3డీ ల్యాపరోస్కోపిక్‌ఖి ద్వారా 4.5 కిలోల గర్భాశయాన్ని తొలగించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ను సాధించడం పట్ల కూతాడి నర్సింహ ఆనందం వ్యక్తం చేశారు. చెన్నై వెళ్లిన వారిలో తునికి వెంకట్ రావు, శోభన్ బాబు సేవ సమితి ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళి

**నేరేడ్ మెట్, జూన్ 13 ప్రభాతవార్త :**

విమాన దుర్ఘటనకు చింతిస్తూ మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నేరేడ్మెట్ కాంగ్రెస్ నాయకులు నేరేడుమెట్ చౌరస్తాలో వారికి నివాళులర్పించారు. శుక్రవారం 136 డివిజన్ కాంగ్రెస్ మాజీ కౌన్స్ లర్ లు ముఖ్య నాయకుల ఆధ్వర్యం లో అహ్మదాబాద్ విమాన దుర్ఘటన లో చనిపోయిన వారి గూర్చి వారి ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్,రాఘవన్ ,కుట్టి శీను,ఆంద్రూస్,సాయి, కిషోర్ ప్రభ , డివిజన్ ప్రేసిడెంట్, రాజలింగం , వర్కింగ్ ప్రెసిడెంట్ పి యాది, జనరల్ సెక్రెటరీ బబ్లు, వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ మహేష్ మోహన్ సాయి నరేష్ భాష సాయి సోషల్ మీడియా కృష్ణ మధుర నగర్ శంకర్రావు రాజేష్ బాల నారాయణరెడ్డి కనకరాజు మహిళా నాయకురాలు సుధా,యాప్రాల్ సుధా, మల్లికా,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట: రేణుకా దేవి



**తుర్కయంజాల్, జూలై 13 (ప్రభాతవార్త):** తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూరు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులను ఫ్రీ స్కూల్లో చేర్పించాలని అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు 5 సంవత్స రాల లోపు పిల్లలకు బరువు ఎత్తు మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లలు అందరికీ బరువు ఎత్తు కొలతలు తీశారు. అనంతరం సిడిఓ రేణుకా దేవి వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లల్లో ఆకస్మికంగా బరువు పెరగడం, తగ్గడం సర్వసాధారణమయ్యాయని, పిల్లలకు ఇచ్చే ఆహారంలో పోషకాలు సమతుల్యంగా వుండేవిధంగా చూసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా పరిపుష్టిగా ఎదుగుతారని అన్నారు. అంగన్వాడి నుండి వచ్చే గుడ్లు, బాలామృతం, నెయ్యి, గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టికాహారం అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కళ్యాణి, అంగన్వాడి టీచర్ శోభ, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా శృంగేరి శారద పీఠం వార్షికోత్సవం


సురేఖభాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

**ఎల్.బి.నగర్, జూన్ 13 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ అల్కాపురి కాలనీలోని శ్రీశృంగేరి శారదా పీఠం శంకరమఠం వార్షికోత్స వం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన హోమం కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్‌రెడ్డి దంపతులు, యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక మధురఉపేందర్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని సన్మానించారు.కార్యక్రమంలో నిర్వాహకులు ధర్మాధికారి శ్రీనివాస్‌శర్మ, అర్చకులు సుధాకర్‌శర్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతమే ధ్యేయం : ఉప్పల


శ్రీనివాస్‌గుప్తకు కేకు తినిపిస్తున్న నాయకులు

**ఎల్.బి.నగర్, జూన్ 13 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు కార్యకర్తలతో కలిసి ముందుకు వెళ్తామని టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. నాగోల్ ఉప్పల క్యాంపు కార్యాలయంలోశుక్రవారం నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పలను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎల్లవేళలా తాను అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ దేవాలయ కమిటీ మాజీ చైర్మెన్ మెట్టు సత్యనారాయణ గౌడ్, నరేష్ కుమార్, వెంకటేష్ గౌడ్, రవీందర్, మెట్టు విజయ్, సాయి చరణ్, నరేందర్,సాయిగౌడ్,మహేందర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్


అభివృద్ధి పనులను తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, జూన్ 13 ప్రభాతవార్త :** రాఘవేంద్రనగర్‌లో వివిధ అభివృద్ధి పనులను శుక్రవారం కార్పొరేటర్ పర్యవేక్షించారు. నాచారం రాఘవేంద్ర నగర్ నుంచి ఇందిరానగర్ వైపుకు వెళ్లే దారిలో ఆర్ఎస్ తిరుమల టవర్స్ నుండి శాంతి గార్డెన్స్ వరకు వివిధ కారణాలవల్ల భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టలేదు. రూ. 10 లక్షల వ్యయంతో కొత్తగా భూగర్భ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టడం జరిగింది జరుగుతున్న పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. తొందరలోనే సిమెంటు రోడ్డు కూడా వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ వినీత్,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, బారసా నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, రఫీక్,రహీం, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


చెంగిచెర్ల లో కరుణ సదన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న కొత్త రవి గౌడ్ అభిమానులు కొత్త అంజి గౌడ్ , పలుసం సోమన్న గౌడ్ తదితరులు

## బడి ఈడు పిల్లలను విధిగా పాఠశాలలకు పంపాలి


యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ మాదరి సురేఖ రమేష్

**సరూర్‌నగర్, జూన్ 13 ప్రభాతవార్త:** బడి ఈడు పిల్లల నందరినీ తప్పనిసరిగా పాఠశాలలకు పంపాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాదరి సురేఖ రమేష్ పిలుపునిచ్చారు. డివిజన్‌లోని జిల్లెలగూడ కమలానగర్ కాలనీ మండల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచిత యూనిఫారాలు, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన స్థానిక మాజీ కార్పొరేటర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరితో కలిసి విద్యార్థులకు డ్రెస్సు లు, పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో ఏ ఒక్కరూ కూడా డ్రాప్ ఔట్స్ ఉండకూడదని అన్నారు. బడి మానేసిన, బడికి వెళ్ళని పిల్లలను గుర్తించి వారందరినీ విధిగా పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వంద రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాలు


నిలువ ఉన్న నీటిపై దోమల నిరోధానికి ఆయిల్ బాల్స్‌ను వేస్తున్న మీర్‌పేట్ కార్పొరేషన్ సానిటేషన్ సిబ్బంది

**సరూర్‌నగర్, జూన్ 13 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వంద రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. కమీషనర్ ఆర్. జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో వివిధ డివిజన్లలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం కమీషనర్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించిన సిబ్బంది వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిపై దోమలు వృద్ధి చెందకుండా రసాయనాలను స్ప్రే చేశారు. అదే విధంగా పలు ప్రాంతాల్లో ఓపెన్ నాలాలో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తొలగించి వరద, డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్ సరస్వతి

**సరూర్‌నగర్, జూన్ 13 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్ సరస్వతి డెంగ్యూ వ్యాధి గురించారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో వ్యాధి సంక్రమించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు

**సరూర్‌నగర్, జూన్ 13 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులకు ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల పాలసీకి సంబంధించిన హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసిన సిడిఎంఎ జాయింట్ డైరెక్టర్ బి.సంధ్య చేతుల మీదుగా కార్మికులకు ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ పి.సరస్వతి, అసిస్టెంట్ కమీషనర్ శ్యామ్‌సుందర్, డిఇఇ వెంకన్న, ఆర్ఓ వేణుగోపాల్‌రెడ్డి, మేనేజర్ బొమ్మ నాగేశ్వర్‌రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరదనీరు సాఫీగా వెళ్లేలా చర్యలు


పనులను పరిశీలిస్తున్న ఇఓ లావణ్య

**సైదాబాద్, జూన్ 13 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ ఆర్చ్ నుంచి రాజగోపురంకు వెళ్లే మార్గంలో వర్షం పడినప్పుడు వరదనీరు నిలుస్తుండడంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వరదనీరు సాఫీగా వెళ్లడానికి నూతనంగా పైపులైన్ వేయించడం జరిగిందని కార్యనిర్వాహణాధికారి ఎన్.లావణ్య తెలిపారు. రోడ్డు లెవల్ కంటే దేవాలయ ముఖ ద్వారం కిందకు ఉండడంతో వరదనీరు ఇక్కడకు వస్తుందని, వరదనీరు సాఫీగా వెళ్లేలా నూతనంగా డ్రెయిన్ లైన్ వేయించడం జరిగిందని, రెండు మూడు రోజుల తర్వాత సిసి రోడ్డు వేసేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడడం జరిగిందని ఇఓ తెలిపారు.

## చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలి : చింతల

**ఎల్.బి.నగర్, జూన్ 13 ప్రభాతవార్త:**

విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ పేర్కొ న్నారు. నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 సంవత్స రానికి బడిబాట కార్యక్రమంలో సామూహిక అక్షరా భ్యాస కార్యక్రమం, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశంతో కలిసి కార్పొరేటర్ పాల్గొన్నారు. జైపూర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మన్సూరాబాద్ మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాలలో బడి బాట కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని గొప్ప స్థాయికి ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లి దండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాల న్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పంగ శ్రీకాంత్, బిజెపి నాయకులు పంగ శ్యామ్ కుమార్, పద్మా రెడ్డి, సరస్వతి, ఎంఈఓ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.